
CHAITHANYA RATHAM WEDNESDAY 22 FEBRUARY 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

టిడిపి నేతలను అక్రమ కేసులతో వేధిస్తున్నారు. ఏపీలో సైకో పాలన సాగుతున్నది. దాడికి పాల్పడ్డ వైసీపీ గూండాలను వదిలేసి, టిడిపి నేతలపై కేసులు పెట్టడం దుర్మార్గం. పోలీసుల తీరుపై జనంలోకి వెళ్తాం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH




## 300 కిలోమీటర్లు

- తొండమనాడులో మరో మజిలీ చేరుకున్న 'యువగళం' యాత్ర
- 13గ్రామాల దాహార్తి తీర్చటానికి పథకం
- వివిధ వర్గాల ప్రజలతో భేటీ




తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం మరో మజిలీ చేరుకుంది. పాదయాత్రలో 300 కిలోమీటర్ల దూరాన్ని పూర్తిచేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొండమానుపురంలో 300 కిలోమీటర్లు పూర్తిచేసుకున్నారు. ప్రతి మజిలీకి ఒక్కొక వరాన్ని ప్రకటిస్తున్న లోకేష్ ఈ మూడో మజిలీలో ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే 13 గ్రామాల ప్రజల దాహార్తి తీర్చే పథకానికి శ్రీకారం చుట్టనున్నట్టు ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వం అడుగడుగునా పెడుతోన్న అడ్డంకులని అధిగమిస్తూ యువగళం పాదయాత్ర ముందుకు సాగుతోంది. పక్కనుంచే నది ప్రవహిస్తున్నా చల్లపాలెం, వెంకటాపురం.

## పట్టభద్రులు ఎన్నికలే పనితీరుకు ప్రామాణికం

- పార్టీ ఇంచార్జీ లు, నాయకులకు చంద్రబాబు సూచన
- ఆన్ లైన్ సమావేశంలో దిశానిర్దేశం
- వైసీపీకి ఓట్లు అడిగే హక్కులేదన్న చంద్రబాబు



శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు పార్టీ ఇంచార్జీ లు, నాయకుల పనితీరుకు ప్రామాణికంగా వుంటాయని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ ఎన్నికలను ప్రతిఒక్కరూ ప్రతిష్టాత్మకం గా తీసుకొని పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ ఇంఛార్జి లు, ముఖ్య నాయకులతో మంగళవారం చంద్రబాబు ఆన్ లైన్ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. నాడు శాసన మండలి రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సిఎం వైఎస్ జగన్ కు ఇప్పుడు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ఆయనన్నారు. తన మాట నెగ్గలేదనే అహంకారంతో నాడు ఏకపక్షంగా జగన్ మండలి రద్దుకు

## మేనిఫెస్టోలో ఇస్లామిక్ బ్యాంక్

- మైనారిటీలకు లోకేష్ హామీ



ముస్లింల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తామని, ఈ విషయాన్ని మేనిఫెస్టోలో పొందుపరుస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీకాళహస్తిలో 23వరోజు యువగళం పాదయాత్రకు బయలుదేరముందు ముస్లిం సామాజికవర్గీయులతో యువనేత ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మైనారిటీల్లో పేదరికం ఎక్కువగా ఉంది. ఇది ఎన్టీఆర్ ఆనాడే గుర్తించి మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. తర్వాత ప్రభుత్వాలు మారినా మైనారిటీ కార్పొరేషన్ కొనసాగిందని చెప్పారు. కానీ జగన్ రెడ్డి వచ్చాక తీసేశారన్నారు. పాదయాత్రలో

## ఇది ప్రజాస్వామ్యమా?



- గన్నవరం ఘటనపై నిప్పులు చెరిగిన చంద్రబాబు
- పట్టాభి కుటుంబ సభ్యులకు పరామర్శ
- గన్నవరం ఎపిసోడ్ పేరుతో డాక్యుమెంటరీ ఎవిడెన్స్
- గన్నవరం టిడిపి ఆఫీసుకు వెళ్లకుండా అడ్డగింత




సమన్యాయమంటే మా కులంలో డబ్బున్నోడికి,మీకు అడిగినమేగి ఉండే వారికి టికెట్టివ్వడమే కదా, బారా!?

## నిన్న రఘురామ... నేడు పట్టాభి

**కస్టోడియల్ టార్చర్‌పై సర్వత్రా ఆగ్రహావేశాలు**

**పట్టాభి భార్య గృహనిర్బంధం**

**కోర్టుకు వెళ్లే సమయంలో గాయాలు చూపిన పట్టాభి**

పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార పార్టీ సాగిస్తున్న అరాచకానికి గన్నవరం సంఘటన పరాకాష్ట. టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ను పోలీసులు చిత్రహింసలకు గురిచేయడం పట్ల సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో అధికార పార్టీ కే చెందిన పార్లమెంట్ సభ్యుడు రఘురామ కృష్ణంరాజు విషయంలో పోలీసులు ప్రవర్తించిన తీరును న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి. కస్టోడియల్ టార్చర్‌పై సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా పోలీసులు ప్రవర్తిస్తుండటం రాష్ట్రంలో నెలకొని వున్న అరాచక పరిస్థితికి దర్పణం పడుతోంది. భవిష్యత్‌లో అందుకు తగిన ప్రతిఫలం అనుభవించాల్సి వస్తుందని తెలిసీ పోలీసులు ఈ విధంగా వ్యవహరిస్తుండటంతో, వారిపై ప్రభుత్వ పెద్దల వత్తిడి ఏమేరకు వున్నదో అవగతమవుతోంది. పట్టాభి ముఖానికి ముసుగు వేసి ముగ్గురు వ్యక్తులు ఈడ్చుకు వెళ్లి దారుణంగా కొట్టినట్టు చెబుతున్నారు. పట్టాభిని కోర్టులో హాజరు పరచే సమయంలో ఆయన చేతులు.

# పట్టభద్రులు ఎన్నికలే పనితీరుకు ప్రామాణికం

(మొదటిపేజి తరువాయి)

తీర్మానం చెయ్యలేదా అని ప్రశ్నించారు. శాసన మండలి వల్ల ప్రజా ప్రయోజనం లేదని, ట్రెజరీ నుంచి ఒక్క రూపాయి ఖర్చు పెట్టడం కూడా దండగే అని సిఎం జగన్ అన్నారని చంద్రబాబు చెప్పారు. మండలి లాంటి వ్యవస్థలను అగౌర పరిచిన ముఖ్యమంత్రి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి ఓట్లు అడుతారని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. నేతలంతా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రస్థాయిలో వున్నదని, అదే సమయంలో తెలుగుదేశానికి అనుకూలంగా పరిస్థితి ఉందని విశ్లేషించారు. ఈ పరిస్థితుల్లో వచ్చిన పట్టభద్రల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు నేతలకు సూచించారు. ఈ ఎన్నికలు ఇంచార్జ్ లు, నేతల పరితీరుకు, సమర్థతకు పరీక్ష గా ఉండబోతున్నాయని ఆయన అన్నారు. ఈస్ట్ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, వెస్ట్ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి.చిరంజీవి రావు లను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. పాలనలో అన్ని విధాలా విఫలమైన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు తీవ్ర అసహనంతో ఉన్నాడని, అందులో భాగంగానే రాష్ట్రంలో టీడీపీ నేతల పర్యటనలు, సభలపై ఆంక్షలు పెడుతున్నారని అన్నారు. తాజా గన్నవరం దాడులు జగన్ ఆలోచనలకు, మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చి, ప్రభుత్వ వ్యతిరేక గళం వినిపిస్తుండడంతో దాడులు, హింసా ఘటనలతో భయపెట్టాలనే ప్రయత్నాలు మొదలు పెట్టారని అన్నారు. కరుడుగట్టిన ఉగ్రవాదిలా సిఎం ప్రవర్తిస్తుంటే, కొందరు పోలీసులు బాధ్యత మరిచి జగన్ కు ఊడిగం చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. గన్నవరంలో పోలీసుల సమక్షంలో, సహకారంతో దాడులు జరగడం, పైగా బాధితులపైనే హత్యాయత్నం వంటి కేసులు పెట్టడం జగన్ సైకో పాలన కు నిదర్శనం అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# 300 కిలోమీటర్లు

(మొదటిపేజి తరువాయి)

సుబ్బనాయుడు కండ్రిగ, తొండమనాడు, చెర్లోపల్లి, అమ్మపాళ్యం, కొత్తపాలెం, మున్న సముద్రం, బొక్కసం పాలెం, సిద్ధయ్య గుంట, మర్లపాకు, రాచగున్నేరి, మద్దిలేడు గ్రామవాసులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ సమాచారం తెలుసుకున్న నారా లోకేష్ తన పాదయాత్ర 300 కి.మీ. మజిలీ చిరకాలం గుర్తుండేలా తాగునీటి పథకం ఏర్పాటుచేసి, ప్రతీ ఇంటికి నీరందించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.లోకేష్ హామీ ఇచ్చారంటే, అది చెప్పిన సమయానికి, చెప్పినట్టే అమలు చేసి తీరుతారన్న విషయం ఇప్పటికే ఎన్నోసార్లు రుజువయింది.

**పన్నుల తగ్గింపుకు ప్రణాళిక**

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరల తగ్గింపుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు లోకేష్ వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం వేస్తున్న పన్నుల కారణంగానే నిత్యావసర సరకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు.

ప్రజలపై పన్నుల భారం తగ్గించాల్సిన అవసరముందని చెప్పారు. అంతేగాక టిడిపి అధికారంలోకి రాగానే నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అందించటంతో పాటు పెట్టుబడులు తగ్గించేలా చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 3,500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ఆయాన ప్రశ్నించారు.

# మేనిఫెస్టోలో ఇస్లామిక్ బ్యాంక్

(మొదటిపేజి తరువాయి)

జగన్ ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి, అమలు చేయలేదన్నారు. కానీ టిడిపి ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటును మేనిఫెస్టోలో పెడతామని హామీ ఇద్చారు. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఇమామ్ లకు రూ.5 వేలు, మౌజామ్ లకు రూ.3వేలు ఇచ్చాం. రంజాన్ పండుగకు తోఫా కూడా ఇచ్చాం. వైసిపి ప్రభుత్వం వచ్చాక వాటిని తొలగించారని వివరించారు. మైనారిటీ సోదరులకు ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ క్లస్టర్‌లో స్థానం కల్పించి, మీరే ఉద్యోగాలు కల్పించేలా విధానాలు రూపొందించాలన్నదే టీడీపీ విధానం అన్నారు.

**ఎవరేం చేశారో చర్చకు సిద్ధం!**

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వచ్చాక ముస్లింలపై దాడులు పెరిగాయి. ముస్లింలు భయంతో బతుకుతున్నారు. రోజుకో భూమిని కబ్జా చేస్తుంటే భూములు ఎక్కడ మిగులుతాయి.? మైనారిటీలకు ఇచ్చిన భూములు లాక్కుంటే ఎలా ? అని ప్రశ్నించారు. జయ్యపు మధుసూదన్ రెడ్డి బడా చోర్ అని విమర్శించారు. ముస్లింల సంక్షేమ కార్యక్రమాలు కుదించింది జగనేనన్నారు. మా కంటే ముందున్న ప్రభుత్వాలు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు మేము తొలగించలేదు. ఇంకా అదనంగా అందించినట్లు చెప్పారు. ముస్లింలకు ఎవరు ఏం చేశారో చర్చించేందుకు సిద్ధమన్నారు. ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది చంద్రబాబే. ఉర్దూ టీచర్లకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాం. ఫరూక్‌కు మంత్రి పదవి, షరీఫ్ కు మండలి ఛైర్మన్ పదవి ఇచ్చాం. షరీఫ్ ను మండలిలో కొట్టి వైసీపీ అవమానించింది. ముస్లింల రిజర్వేషన్ల కోసం అధికార పార్టీ పోరాడకుంటే సొంత నిధులు ఖర్చు పెట్టి మేము పోరాడుతున్నామని వివరించారు.

**మహిళా రెసిడెన్షియల్ కాలేజి ఏర్పాటుచేస్తాం!**

గతంలో ఈ ప్రాంతంలో ముస్లిం విద్యార్థినులకు రెసిడెన్షియల్ కాలేజీ కేటాయించింది పనులు ప్రారంభిస్తే ఈ ప్రభుత్వం నిలిపేసింది.ముస్లింలు ఎక్కువగా ఉన్న పార్లమెంట్ పరిధిలో మహిళా రెసిరెన్షియల్ కాలేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది..చేస్తాం. తిరుపతి పార్లమెంట్ లో మహిళలకు రెసిరెన్షియల్ కాలేజీ ఏర్పాటు చేస్తాం. వైసిపి ప్రభుత్వం యువతను గంజాయి మత్తులో దించుతోంది. ప్రతి గ్రామంలో గంజాయి ఉంది. ఉడ్తా పంజాబ్ చూశాం. ఇప్పుడు ఉడ్తా ఏపీ చూస్తున్నాం. సీఎం నివాసం పరిధిలోనే గంజాయి ఎక్కువగా ఉందని ఆరోపించారు.

**ముస్లింలపై పెరిగిన అకృత్యాలు**

వైసిపి అధికారంలోకి వచ్చాక ముస్లింల హత్యలు, అత్యాచారాలు పెరిగాయి. హజీరా అనే యువతిని కర్నూలు జిల్లాలో చంపేశారు. పలమనేరులో మిష్బాను బెదిరించడంతో చనిపోయింది. ముస్లింలు విద్యార్థులు బాగా చదవకూడదా.? శ్రీకాళహస్తిలో నిర్మించిన టిడ్కో ఇళ్లలో 20 శాతం మైనారిటీలకు ఇస్తాం. మైనారిటీ కార్పొరేషన్ మళ్లీ ఏర్పాటు చేస్తాం. 31 మంది వైసీపీ ఎంపీలు పార్లమెంట్ లో ఉన్నారు.కానీ ఎన్.ఆర్.సీ, సీఏఏ గురించి మేమే మాట్లాడాం. ప్రభుత్వ పరతులతో దుల్హన్ 90 శాతం మందికి రాదు. 2014 నుండి 2019 వరకు ముస్లింలపై దాడులు జరిగాయా? ఈ ప్రభుత్వం ఐదుగురికి పదవులు ఇస్తే ముస్లింలకు న్యాయం జరగదు. ఇంట్లో వృద్ధులు ఉన్నా..ఒంటరి మహిళలు ఉన్నా చంద్రబాబు పెన్షన్ ఇచ్చారు. కానీ ఈ ప్రభుత్వం ఒకరికే ఇస్తోంది. టీడీపీ రాగానే ముస్లింలకు ఇచ్చిన హామీలు మూడేళ్లలోపే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# నిన్న రఘురామ... నేడు పట్టాభి



(మొదటిపేజి తరువాయి)

కాళ్ళు వాచి వుండటాన్ని అందరూ గమనించారు.

**పట్టాభి భార్య గృహనిర్బంధం**

పట్టాభిని ఆచూకీ మంగళవారం ఉదయం వరకు తెలియక పోవటంతో కుటుంబ సభ్యులు, టిడిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. తన భర్త భద్రత పై ఆందోళనగా వున్నదని, తనతో మాట్లాడించాలని పట్టాభి భార్య చందన పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయితే స్పందన లేకపోవటంతో డీజీపీ కార్యాలయం వద్ద నిరసనకు దిగేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు.

ఇంటి నుంచి బయటకు రాగానే పోలీసులు ఆమెను బలవంతంగా లోనికి తీసుకెళ్లారు. ఆమె బయటకు వెళ్లేందుకు వీలులేకుండా గృహనిర్బంధంలో ఉంచారు. ఇంటిలోనే ఆమె నిరసనకు దిగారు. పార్టీ నాయకులు, మహిళలు ఆమె సంఘీభావంగా అక్కడకు చేరుకొని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యారావు పట్టాభి గృహానికి వెళ్లారు.

పట్టాభితో ఆయన భార్యను మాట్లాడించాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపటి తర్వాత పట్టాభి భార్య ఫోన్‌కు ఒక ఎఫ్ ఐ ఆర్ కాపీ పంపినట్టు చెప్పారు. ఆ కాపీలో అరెస్ట్‌కు సంబంధించిన వివరాలు ఏమీ లేకుండా ఖాళీగా ఉండటంతో మాణిక్యరావు మీడియాకు వివరించారు. కొద్దిసేపటికే ఎఫ్ ఐ ఆర్ కాపీని పంపించినట్లు చెప్పారు. పట్టాభి ఆయన భార్యతో మాట్లాడించాలని, కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేస్తూ పట్టాభి ఇంటిపైన వారే ట్యాంక్‌పైకి ఎక్కారు. పట్టాభిని కోర్టులో హాజరు పరచాలని గట్టిగా డిమాండ్ చేశారు. తర్వాత టిడిపి నాయకుడు నాగుల్ మీరా, మరికొందరి విజ్ఞప్తిని పురస్కరించుకొని ఆందోళన విరమించారు. అనంతరం కొద్దిసేపటికే పట్టాభి తో పాటు పోలీసులు అరెస్ట్ చేసిన 10మంది టిడిపి నాయకులను కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. న్యాయమూర్తి వారికి 14 రోజులపాటు రిమాండ్ విధించారు.

# ఇది ప్రజాస్వామ్యమా?

గన్నవరం ఘటన పై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధమైన ఘటనలు చూస్తుంటే మనం ప్రజాస్వామ్యం లో వున్నామా లేక నిరంకుశం లో వున్నామా? అన్న అనుమానం కలుగుతోందన్నారు. టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కుటుంబసభ్యులను చంద్రబాబు పరామర్శించారు. విజయవాడలోని పట్టాభి నివాసానికి వెళ్లిన చంద్రబాబు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ అండగా వుంటుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు రాక సందర్భంగా గన్నవరం విమానాశ్రయం వద్ద భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. దానిపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలవటానికి వచ్చిన కార్యకర్తలను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. గన్నవరంలోని పార్టీ కార్యాలయానికి చంద్రబాబు వెళ్లకుండా పోలీసులు పథకం ప్రకారం వ్యవహరించారు. ఆ మార్గంలో లారీలు అడ్డుగా వుంచి ట్రాఫిక్ ను నిలిపివేశారు. దీనిపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలకు పోలీసులు సహకరించారని. నేరస్థులు ఎప్పటికైనా పట్టుబడక తప్పదని హెచ్చరించారు.

బాలింతలు రైస్‌కు బదులుగా బార్లీ, బ్రౌన్‌రైస్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. సీజనల్ ఫ్రూట్స్, ఆకుకూరలు, మెంతులను ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో తీసుకోవాలంటున్నారు.



# కష్టాలెన్నెదురైనా ధైర్యంగా నిలబడి..

తమిళనాడులోని పెరంబూర్‌కు చెందిన పవిత్రకి పెళ్లై ఇద్దరు మగపిల్లలు, కూతురు పుట్టారు. అనారోగ్యంతో భర్త చనిపోయారు. ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. దాంతో పొరుగింటివద్ద ఫొటోస్టూడియోలో ఉద్యోగం తీసుకోవడం ప్రారంభించారామె. సందేహాలను పెద్ద కొడుకువద్ద అడిగి తెలుసుకునేవారు. ఫొటోలు తీయడం, డిజైన్ చేయడం నేర్చుకొని, పెరంబూర్‌లో 1991లో రియన్ స్టూడియో ప్రారంభించారు. అప్పటికి పెద్దోడు డిగ్రీ రెండో ఏడాది చదువుతూ, వివాహాది శుభకార్యాలను షూట్ చేసి వచ్చేవాడు. అయితే కొన్నాళ్లకే పెద్ద కొడుకు మరణం ఆమెను కుంగదీసింది. కొడుకు సాయం లేకపోయేసరికి ఇంటి ఆర్థిక కష్టాలకూ ఇబ్బందులు మొదలయ్యాయి. ఎలాగైనా కష్టాలను దాటి తిరిగి స్టూడియో కొనసాగించాలని చేసింది. నా చిన్నకొడుకు కొత్తగా వచ్చే టెక్నిక్‌ను నేర్పాడు. ఎప్పటికప్పుడు నన్ను నేను అప్‌డేట్ చేసుకొంటూ. గతంలో రోల్ కెమెరాలో ఫొటోలు తీసినప్పుడు మొదట కడిగి ఆ తర్వాత ప్రింట్ తీయాలి. ఇప్పుడు డిజిటల్ కెమెరాతో తీసి ఫొటో ప్రింట్ చేసేముందు ఎడిట్ చేయాలి. కొత్తగా పెళ్లైనవారు వచ్చే కొత్తకొత్త ఐడియాలతో ఫొటోలు తీస్తుంటా. అవి వారికి చాలా నచ్చుతాయి. అత్యవసరానికి ఫొటో కావాలంటే రియన్ స్టూడియో నిత్యం తెరిచే ఉంటుందనే నమ్మకం వినియోగదారులందరిది. అలా అందరూ ప్రశంసిస్తుంటే సంతోషం అనిపిస్తుంది. నావద్ద ఫొటోలు తీసుకున్నవారు పెళ్లైన తర్వాత, పిల్లలతో కలిసి మా స్టూడియోకు వస్తుంటారు. అలా దక్షిణ భారతదేశంలోని కేరళ, బెంగళూరు వంటి పలు ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చినప్పుడల్లా నావద్దకొచ్చి ఫొటోలు తీయించుకుంటారు' అని అంటున్న పవిత్రం అందరికీ స్ఫూర్తిదాయకం కదూ..

వాస్తవాలు



కష్టాలెన్నెదురైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలనే పరుగు వెనకడుగేయొద్దు. ధైర్యంగా ముందడుగు వేయాలి. 32 ఏళ్లుగా ఫొటోగ్రాఫర్‌గా ఉంటూ చెన్నైలోనే ఒ ఒక్కటే కెమెరా ఉమెన్‌గా పేరు తెచ్చుకున్నా. నా వయసువారందరూ గుడి, గోపురం అంటూ పర్యటిస్తుంటారు. తెలిసినవారు కొందరు నన్ను చీరల్లోంచి బయటకు రాలేవ్వు కదా అంటారు. ఈ స్టూడియో నాకు ఆలయంలాంటిది. ఉదయం 9.30కు తెరిస్తే రాత్రి 10 గంటలవరకు పని చేస్తుంటా.

- పవిత్రం



ప్రశ్న సమాధానం

## కాబోయే తల్లుల్లో 'ఐరన్' లోపం లేకుండా..!

కాబోయే తల్లుల్లో ఐరన్ లోపం వల్ల రక్తహీనత తలెత్తడం మనం చాలా సందర్భాల్లో వింటుంటాం. తద్వారా నెలలు నిండకుండానే బిడ్డ పుట్టడం, అది కూడా తక్కువ బరువుతో పుట్టడం, ఒక్కోసారి తల్లుల్లో ఉండే ఈ రక్తహీనత బిడ్డకు ప్రాణాంతకం కావడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే ముందు నుంచే ఐరన్ లోపం లేకుండా చూసుకోమని నిపుణులు సలహా ఇస్తుంటారు. ఈ క్రమంలోనే ఆప్రికాట్స్, గుడ్లలోని పచ్చసొన, చేపలు, డ్రైఫ్రూట్స్, ఆకుకూరలు, కాయగూరలు, ఓట్స్, చిరుధాన్యాలు, గోధుమలు.. వంటివి తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవాలి. అయితే మాంసం ద్వారా అందే ఐరన్ కంటే కాయగూరలు, పండ్ల ద్వారా వచ్చే ఐరన్‌ను శరీరం త్వరగా గ్రహిస్తుంది. ఒకవేళ రక్తహీనత ఎక్కువగా ఉంటే ఇంజెక్షన్స్ వైద్యుల సలహా మేరకే వాడాలన్న విషయం గుర్తుపెట్టుకోండి.

## ఛీజ్, పెరుగుతో మధుమేహానికి కళ్లెం

రోజుకు రెండు సార్లు ఛీజ్, పెరుగు లేదా గుడ్లు తింటే మధుమేహం వచ్చే అవకాశం తగ్గటానికి తోడ్పడుతున్నట్లు కెనడాలోని మెక్ మాస్టర్ యూనివర్సిటీ పరిశోధకులు గుర్తించారు. అలాగే రోజుకు రెండు సార్లు పాల పదార్థాలు తీసుకుంటే రక్తపోటు, గుండెజబ్బుతో ముడిపడిన సమస్యలూ తగ్గుతున్నట్లు కనుగొన్నారు. ఈ అధ్యయనంలో మొత్తం 21 దేశాలకు చెందిన 1.4 లక్షల మంది ఆహార అలవాట్లను కొన్నేళ్ల పాటు పరిశీలించారు. పెరుగు వంటి పాల పదార్థాలు తీసుకోవటానికీ జీవక్రియ రుగ్మత (మెటబాలిక్ సిండ్రోమ్) తగ్గటానికీ మధ్య సంబంధం ఉంటున్నట్లు తేల్చారు. మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం వంటి సమస్యలన్నీ మెటబాలిక్ సిండ్రోమ్ కిందికే వస్తాయి.

పాల పదార్థాలను రోజుకు రెండు సార్లు తినేవారిలో జీవక్రియ రుగ్మత 24% మేరకు తగ్గుతున్నట్లు బయటపడింది. అందుకే దీనిపై పెద్దఎత్తున ప్రయోగ పరీక్షలు నిర్వహించాలని భావిస్తున్నారు. వీటిలోనూ ఇది రుజువైనట్లయితే తక్కువ ఖర్చుతోనే అధిక రక్తపోటు, మధుమేహం వంటి జబ్బులను తగ్గించుకునే కొత్త పద్ధతిగా ఉపయోగపడగలదని ఆశిస్తున్నారు.



హెల్త్ టిప్స్

## గర్భిణులు తగినంత అయొడిన్‌ను తీసుకోవాలి.

పుట్టబోయే బిడ్డ నాడీ వ్యవస్థ అభివృద్ధిలో అయొడిన్ పాత్ర కీలకం. గర్భిణీగా ఉన్న సమయంలో తల్లులు రోజుకు తగినంత అయొడిన్‌ను తీసుకోవడం వల్ల బిడ్డలు చిన్నతనం నుంచే అద్భుతమైన తెలివితేటల్ని కలిగి ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం పాలు, పెరుగు, బంగాళాదుంపలు.. వంటి అయొడిన్ ఎక్కువగా ఉండే పదార్థాలు ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే చేపలు వంటి సముద్రపు ఆహారం తీసుకున్నా వారానికి హాఫ్ కిలో కంటే మించకుండా చూసుకోవడం మంచిదన్నది నిపుణుల సలహా! కడుపులో పెరుగుతోన్న బిడ్డ మెదడు, వెన్నెముకలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండాలంటే తల్లులు ఫోలిక్‌యాసిడ్ ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఆకుకూరలు, బ్రకోలి, తర్బూజా, సిట్రస్ జాతి పండ్లు.. వంటివి ఆహారంలో చేర్చుకోవాలి. అలాగే వీటితో పాటు వైద్యుల సలహా మేరకు ఫోలిక్‌యాసిడ్ సప్లిమెంట్స్‌ని కూడా వాడాల్సి ఉంటుంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం

తెలుగు సినిమా ఇండస్ట్రీలో మరో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ ఎడిటర్, నిర్మాత జి.జి కృష్ణారావు (87) కన్నుమూశారు. మంగళవారం ఉదయం బెంగళూరులో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపై పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.





'కాంతార' చిత్రం గత ఏడాది సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 'కాంతార' 2లో రజనీకాంత్ నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి.



## దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుల ప్రకటనపై కంగన ఫైర్..!

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుల కేటాయింపులో నిర్వాహకులు పక్షపాతంతో వ్యవహరించారని కంగన మండిపడ్డారు. ముంబైలో సోమవారం రాత్రి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుల కార్యక్రమం జరిగిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఉత్తమ నటి, బెస్ట్ యాక్టర్ కేటగిరీల్లో ఆలియాభట్, రణ్‌బీర్ కపూర్ లకు అవార్డులు వరించాయి. బాలీవుడ్‌ను నెపోటిజం వదలడంలేదు. అవార్డులు కూడా బ్యాక్ గ్రౌండ్ ఉన్నవారికే ఇస్తున్నారు. నెపో మాఫియా కారణంగా మిగతా వారికి అన్యాయం జరుగుతోంది. అర్హులకు అవార్డులు, అవకాశాలు ఇండస్ట్రీలో. ఈ ఏడాది దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులు అందుకునే అర్హత వీరికే ఉంది అంటూ 6 పేరులను తన ట్విట్టర్‌లో షేర్ చేశారు.



## ఆర్‌ఆర్‌ఆర్‌కు దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ అవార్డు

అంతర్జాతీయంగా అవార్డులు అందుకున్న ఆర్ఆర్ఆర్ సినిమాకు మరో అరుదైన పురస్కారం దక్కింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ అవార్డు సొంతం చేసుకుంది. సోమవారం రాత్రి ముంబైలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2023 అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ సినిమా ఫిలిం ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కించుకుంది. చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయం అందుకున్న కాంతార సినిమాకు కూడా అవార్డు వచ్చింది. ఈ సినిమాలో నటనకు గాను మోస్ట్ ప్రామిసింగ్ యాక్టర్ అవార్డును రిషబ్ శెట్టి దక్కించుకున్నారు.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.

# సెమీస్‌కు ఇండియా ఐర్లాండ్‌పై ఘన విజయం



ప్రతిష్ఠాత్మక మహిళల టీ20 ప్రపంచకప్ వేటలో భారత్ మరో అడుగు ముందుకేసింది. హర్మన్‌ప్రీత్‌కౌర్ సారథ్యంలోని టీమిండియా సోమవారం జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై ఐదు పరుగుల తేడాతో(డక్‌వర్త్ లూయిస్ పద్ధతి) విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించే సమయానికి ఐర్లాండ్ 54 పరుగులు చేసింది. దీంతో డీఎల్ఎస్ ప్రకారం 5 పరుగుల అధిక్యంతో భారత్ గెలిచింది. తొలుత టాస్ గెలిచిన భారత్.. బ్యాటింగ్ ఎంచుకుంది. స్మృతి మంధాన(56 బంతుల్లో 87, 9ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీతో నిర్ణీత 20 ఓవర్లలో 155/6 స్కోరు చేసింది. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ఐర్లాండ్ వర్షం అంతరాయం కల్గించే సమయానికి 8.2 ఓవర్లలో 54/2 స్కోరు చేసింది. మంధానకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. ఓపెనర్లు స్మృతి మంధాన, షెఫాలీ వర్మ(24) ఐర్లాండ్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టారు. తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో చెలరేగిన మంధాన ప్రెండర్‌గ్రాస్ట్ బౌలింగ్‌లో నిష్క్రమించింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే ఓపెనర్ అమీ హంటర్(1) రనౌట్‌గా వెనుదిరిగింది. లెవిస్, లారా డెల్నీ(17 నాటౌట్) రాణించారు. వర్షంతో మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది.



## డేవిడ్ వార్నర్ ఔట్: చివరి రెండు టెస్టులకు దూరం

ఇండియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ నుంచి ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్‌ను తప్పించారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోని చివరి రెండు టెస్టులకు అతను ఆడటం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఢిల్లీలో జరిగిన రెండవ టెస్టులో వార్నర్ కంకషన్ వల్ల మ్యాచ్ మధ్యలోనే తప్పుకున్న విషయం తెలిసిందే. సిరాజ్ బౌలింగ్‌లో బంతి వార్నర్‌కు తగిలింది. దీంతో వార్నర్ కంకషన్ తీసుకున్నారు. అతని స్థానంలో రెన్‌షాను ఆ మ్యాచ్‌లో ఆడించారు.

### నేటి మ్యాచ్‌లు

యూపీవి x సౌతాఫ్రికా
(ఉ.11.00 గం. నుంచి)

